



# కరపత్రం

SINCE 2014

ఆదివారం ఫిబ్రవరి 1, 2026 | సంపుటి : 2 | సంచిక : 116 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టిక్కెట్లు

- స్థానికంగా గెలిచే వారికే పార్టీ అండ
- రెబల్స్ బెడద లేకుండా చూసుకోండి
- కాంగ్రెస్ నేతలకు సూచించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి31 :** మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, గెలుపు గుర్రాలకే టిక్కెట్లు ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ మేరకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి‘ అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సర్వే నివేదికలను టీపీసీసీ చీఫ్ సీఎంకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ 90 శాతం స్థానాలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి టార్గెట్ నిర్దేశించారు. రెబల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సూచించారు. ఫిబ్రవరి 3 నుంచి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తెలంగాణలో 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో జీహెచ్ఎంసీకి మినహాయింపునిచ్చారు. మొత్తం 2,996 వార్డులకు పోటీ జరగనుంది. ఈనెల 28 నుంచి ప్రారంభమైన నామినేషన్ల పక్రియ శు క్రవారంతో ముగిసింది. శనివారం నాడు నామినేషన్ల పరిశీలన జరుగనుంది. ఫిబ్రవరి మూడున నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఫలితాలు వెలువడనున్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చాక పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహించి మున్సిపల్ ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిణామాలపై చర్చించనున్నట్లు సమాచారం. ఆపై ఫిబ్రవరి 3 నుంచి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న సీఎం.. పలు జిల్లాల్లో నిర్వహించే ప్రచార సభల్లో పాల్గొననున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

### ఉదయం 11 గంటలకు బడ్జెట్ ప్రసంగం

- ప్రవేశ పెట్టనున్న నిర్మలాసీతారామన్
- ఆదాయపు పన్ను మినహాయింపులపైనే అందరి చూపు




**న్యూఢిల్లీ,జనవరి31 :** కేంద్రమంత్రి నిర్మలా సీతరామన్ ఆదివారం బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ వార్షిక బడ్జెట్ ఎప్పటిలాగే కొన్ని మెరుపులు, మరికొన్ని విరుపులు ఉండేలా ఉంటుందన్న చర్చ సాగుతోంది. పెద్దగా ప్రభావితం కాకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్ ప్రవేశ పెడతారు. బడ్జెట్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడుతుంది. అయితే ఆదివారం ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక బ్జడెట్ 2026 కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా పన్ను చెల్లింపుదారులు తమకు ఊరట లభించేలా బ్జడెట్ ఉంటుందనే ఆశతో ఉన్నారు. వారి ఆశలు నిజం చేసే దిశగానే కేంద్రం బ్జడెట్ ఉండనుందని సమాచారం. పన్నుల విషయంలో కీలక మార్పులు జరగవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. బడ్జెట్ 2026లో ఆదాయపు పన్ను నిబంధనలో పలు మార్పులు రానున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు, సీనియర్ సిటిజన్లకు లాభం చేకూరేలా ఈ మార్పులను కేంద్రం తీసుకువస్తుందని సమాచారం. పన్ను నిర్మాణాన్ని సరళీకృతం చేయడం, పన్ను విషయంలో భారాన్ని తగ్గించడం, పారదర్శకత, డిజిటల్ పన్ను వ్యవస్థను ఎంచుకోవడానికి ఎక్కువ మందిని ప్రోత్సహించడమే లక్ష్యంగా బడ్జెట్ ఉండనుందన్న వార్తలు వస్తున్నాయి. పాత ఆదాయపు పన్ను చట్టం 1961 నుంచి.. కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 వరకు సరళమైన పరివర్తనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. సత్వర పన్ను వాపసులు, సరళీకృత సమ్మతి కీలక లక్ష్యాలుగా ఉండనున్నాయని సమాచారం.

2లో..

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం


2 లో

- శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నిక
- కార్యక్రమానికి దూరంగా శరద్ పవార్, సుప్రియా సూలె
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ

**ముంబై,జనవరి31 :** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత, రాజ్యసభ ఎంపీ, దివంగత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా శనివారంనాడు ప్రమాణస్వీకారం చేశారు. ముంబైలోని లోక్‌భవన్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ ఆచార్య దేవవ్రత్ ఆమె చేత ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, మరో ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, మహాయుతి మంత్రులు,



## చట్ట ప్రకారం నోటీసు ఇవ్వలేదు.. జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

**హైదరాబాద్:** భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ జూబ్లీహిల్స్ ఏసీపీకి లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు కేసీఆర్‌ను హైదరాబాద్ నందినగర్‌లోని ఆయన నివాసంలో విచారించాలని సిట్ నోటీసులు జారీ చేసింది. ఆ నోటీసుపై కేసీఆర్ స్పందించారు.

2లో..

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు



2 లో

- పోలీసుల అత్యుత్సాహం ఎవరి కోసం
- తెలంగాణ తెచ్చిన పెద్దాయననే అవమానిస్తారా
- ఎక్స్ వేదికగా మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,జనవరి31 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు. తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి? కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం. ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

- గతంలో లాగా కాకుండా కేటాయింపులు పెరగాలి
- అన్యయాం జరిగితే బిజెపి ఎంపిలదే బాధ్యత
- మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

**హైదరాబాద్,జనవరి31** కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష ఉందన్నారు. దానిని సరిదిద్ది కేటాయింపులు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ఈ పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..? , చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.





## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. రూ.9.5 కోట్ల విలువైన 27 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని సీజ్ చేశారు. బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుల బ్యాగులో గుర్తించారు. ఏడుగురిని డీఆర్ఐ అధికారులు అరెస్ట్ చేశారు.

## 'కరీంనగర్ మేయర్, మూడు చైర్మన్ పీఠాలు మావే'



**కరీంనగర్:** కరీంనగర్ మేయర్‌తో పాటు మూడు చైర్మన్ పీఠాలు తమవేనని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు(శనివారం, జనవరి 31వ తేదీ) కరీంనగర్ కార్పొరేషన్ డివిజన్ ఇంచార్జ్‌లు, కన్వీనర్లు, కో కన్వీనర్లు సమావేశంలో బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే మా లక్ష్యం. గెలిచే చోట కార్యకర్తలకే సీట్లు ఇస్తున్నాం. గెలిచే అవకాశం లేనిచోట మాత్రమే ప్రత్యామ్నాయ నేతలకు టిక్కెట్లుటిక్కెట్ రాని వారికి నామినేటెడ్, పార్టీ పదవులతో న్యాయం చేస్తాం. తొందరపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. తప్పుడు ప్రచారాలు నమ్మకండి. డివిజన్లలో అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి పార్టీని గెలిపించండి' అని పిలుపునిచ్చారు.



2లో..

## ఫైర్ సేఫ్టీపై హైడ్రా స్పెషల్ ఫోకస్.. షాపుల యజమానులకు కీలక ఆదేశాలు..

హైదరాబాద్ లోని నాంపల్లిలో ఇటీవల జరిగిన ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాదాన్ని సీరియస్ గా తీసుకుంది హైడ్రా. ఈ క్రమంలో పలు ఫర్నిచర్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన పలు షాపులను సీజ్ చేశారు అధికారులు. శనివారం ( జనవరి 31 ) జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి వ్యాపార సంఘాలతో కీలక సమావేశం నిర్వహించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్.

## రేవంత్ కక్ష సాధింపు.. తెలంగాణ తేవడమే కేసీఆర్ నేరమా?'


02

**సిద్దిపేట:** రాజకీయ నేతలకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధం లేదన్నారు బీఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఫోన్ నెంబర్లు ఇచ్చి ట్యాప్ చేయమని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరు. రేవంత్ రెడ్డి అసలు సమస్యలను పక్కదారి పట్టించడం కోసం ఇలా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు.

## కెసిఆర్ లేని ఇంటికి నోటీస్ ఎలా అంటిస్తారు

మొదటిపేజీ తరువాయి
అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ కొనసాగిస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు సిట్ అధికారులు నోటీసులిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గేటుకు నోటీసులు అంటించి.. పైశాచిక ఆనందం పొందడం దారుణం' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.ఇది కేవలం 'పైశాచిక ఆనందం' పొందడమేనని కేటీఆర్ విమర్శించారు. చట్టం, న్యాయంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, అక్రమ కేసులను ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి చేస్తోన్న ప్రతి తప్పుడు పనిని ప్రజల ముందు పెడతామని, సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు.

## నేడు పార్లమెంట్ ముందుకు కేంద్ర బడ్జెట్

మొదటిపేజీ తరువాయి
వార్షిక సమాచార ప్రకటన, పన్ను చెల్లింపుదారుల సమాచార సారాంశం వంటి వ్యవస్థలు పన్ను దాఖలును సులభతరం చేశాయి. డిజిటల్ వ్యవస్థను మరింత నమ్మదగినదిగా, పారదర్శకంగా మార్చడంపై బడ్జెట్ 2026 దృష్టి సారించే అవకాశముంది. ఏఐని సరిగ్గా ఉపయోగించినట్లయితే పన్ను రిటర్న్‌లను ఆటోమేటిక్‌గా దాఖలు చేయొచ్చని, లోపాలను తగ్గించవచ్చని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. పన్ను వాపసుల కోసం రియల్‌టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ కూడా సాయపడనుంది. ఆదాయపు పన్ను కేసుల వేగవంతమైన పరిష్కారంపై ప్రాధాన్యం, క్రిప్టో, డిజిటల్ ఆస్తులపై స్పష్టమైన నియమాలకు ఉపయోగ పడుతుంది. మరోవైపు.. కొత్త పన్ను విధానం వచ్చినప్పటికీ కొన్ని అంశాల్లో పాత పన్ను విధానం అందుబాటులో ఉంటుందని సమాచారం. ముఖ్యంగా గృహ రుణాలు, బీమా ప్రీమియంలు, పదవీ విరమణ పొదుపులు, ఇతర పెట్టుబడులకు సంబంధించిన పన్ను తగ్గింపులకు సంబంధించి పాత విధానాలే ఉంటాయని తెలుస్తోంది. బాగా పన్ను రాయితీ కలిగిన వారు పాత పన్ను విధానం నుంచి ప్రయోజనం పొందడం కొనసాగించవచ్చు. అయితే తక్కువ పన్ను మినహాయింపులు ఉన్న వ్యక్తులు కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా భావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. సరైన విధానాన్ని ఎంచుకోవడం ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఒక ముఖ్యమైన నిర్ణయం అవుతుంది. విద్యా, గృహ ఖర్చులు, రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించే కుటుంబాలకు ఈ మార్పులు ఆర్థికంగా ఊపిరి పీల్చుకునే అవకాశాన్ని అందించవచ్చు. 2026లో ఆదాయపు పన్ను నియమాల మార్పు నుంచి సీనియర్ సిటిజన్లు కూడా ప్రయోజనం పొందవచ్చు. ముఖ్యంగా పెన్షన్ ఆదాయం, వాటి వడ్డీ ఆదాయాలపై సరళీకృత పన్ను విధించడం ద్వారా పన్ను దాఖలును సులభతరం చేస్తాయి. ఏది ఏమైనప్పటికీ.. ట్యాక్స్
ప్లేయర్లకు కేంద్రం శుభవార్త చెప్పనుందని ఆర్థిక నిపుణులు బలంగా చెబుతున్నారు. గత సంవత్సరం ప్రవేశ పెట్టిన పన్ను విధానం పెద్దగా ప్రయోజనకారిగా లేదన్న విమర్శలు వచ్చాయి.

## బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలి

మొదటిపేజీ తరువాయి
కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని
ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## చట్ట ప్రకారం నోటీసు ఇవ్వలేదు.. జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

మొదటిపేజీ తరువాయి
చట్ట ప్రకారం నోటీసు ఇవ్వలేదని, నోటీసు ద్వారా తన గౌరవానికి భంగం కలిగించారని లేఖలో పేర్కొన్నారు."నందినగర్‌లోని నా నివాసానికి నోటీసులు అంటించడం చెల్లదు. రాజ్యాంగం ప్రకారం నోటీసులు అంటించడం అక్రమం. 160పీఆర్‌సీ ప్రకారం నాకు నోటీసులు ఇచ్చే పరిధి ఏసీపీకి లేదు. నేను ఉండే ఎర్రవల్లిలో నా స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉంటుంది. మాజీ సీఎంగా, ప్రతిపక్ష నేతగా సిట్ విచారణకు సహకరిస్తా. రేపు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటులో ఉంటా. ఎన్నికల అఫిడవిట్ ఆధారంగా నా ఇంటిని పరిగణనలోకి తీసుకుంటాం అనడం సరికాదు. హరీశ్‌రావు అఫిడవిట్‌లో సిద్దిపేట అడ్రస్ ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో నోటీసులు ఇచ్చారు. చట్ట ప్రకారమైతే నేను నందినగర్‌లో విచారణకు అందుబాటులో ఉండాల్సిన అవసరం లేదు. నిన్న రాత్రి 9గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు నా ఇంటికి నోటీసులు అంటించారు" అని కేసీఆర్ అభ్యంతరం తెలిపారు. కేసీఆర్ లేఖ నేపథ్యంలో సిట్ అధికారులు మరోసారి సమావేశమయ్యారు.

## రేవంత్ కక్ష సాధింపు.. తెలంగాణ తేవడమే కేసీఆర్ నేరమా?'

మొదటిపేజీ తరువాయి
సిద్దిపేట పట్టణంలోని రంగదాంపల్లి అమర వీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ పేరుతో రెండేళ్ల నుంచి బీఆర్ఎస్‌పై వేధింపులు కొనసాగుతున్నాయి. తెలంగాణలో సమస్యలను పక్క దారి పట్టించి.. అలీబాబా 40దొంగలు తరహాలో కాంగ్రెస్ నాయకులు అనేక కుంభకోణాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ నాయకుల గొంతు నొక్కడం కోసం సిట్ పేరిట కుట్రలు కొనసాగుతున్నారు. రాజకీయ నాయకులకు ట్యాపింగ్‌తో ఎలాంటి సంబంధం ఉండదు. 1875లోనే ట్యాపింగ్‌పై చట్టం వచ్చింది.
ఏ ముఖ్యమంత్రి కూడా ట్యాపింగ్ చేయమని ఎవరికి చెప్పరు. ప్రతిపక్ష నాయకులను వేధించడం కోసం సిట్ వేశారు. విచారణ జరుగుతున్న క్రమంలో వ్యక్తిగత హననం చేసేలా మీడియాకి లీకులు ఇస్తున్నారు. కాంగ్రెస్ కుట్రల నుండి కేసీఆర్ తెలంగాణ తేవడమే నేరమా?. రేవంత్ రెడ్డి కక్షతోనే కేసీఆర్‌కి నోటీసులు ఇస్తూ వేధిస్తున్నారు. రాష్ట్ర మంత్రులు సమ్మక్క సారలమ్మ జాతరకి రమ్మని ఎర్రవెల్లికి వెళ్ళి ఆహ్వానిస్తారు. కానీ, పోలీస్ అధికారులు నంది నగర్ ఇంటి వెళ్లి నోటీసులు ఇస్తారు. ఇది దుర్మార్గమైన చర్య. ప్రతీకార వాంఛతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు. ఎలక్షన్ అఫిడవిట్‌లో హరీష్ రావు అడ్రస్ సిద్దిపేటలో ఉంటే హైదరాబాద్ ఇంటి అడ్రస్‌కి నోటీస్ ఇచ్చారు. కేసీఆర్‌కి మాత్రం హైదరాబాద్‌లో నోటీస్ ఇచ్చారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు శిక్ష వేయడం ఖాయం అని ఘాటు విమర్శలు చేశారు.

## ఫైర్ సేఫ్టీపై హైడ్రా స్పెషల్ ఫోకస్.. షాపుల యజమానులకు కీలక ఆదేశాలు..

మొదటిపేజీ తరువాయి
ఈ సమావేశంలో షాపుల యజమానులకు కీలక ఆదేశాలు జారీ చేశారు కమిషనర్ రంగనాథ్. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై నెల రోజుల పాటు అవహగానా కార్యక్రమాలు నిర్వహిస్తామని.. నెల రోజుల తర్వాత కఠిన తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.
నెలరోజుల్లోపు అందరూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనలపై షాపుల సీజ్ కార్యక్రమానికి తాత్కాలిక విరామం ఇచ్చామని.. వ్యాపార సంఘాల విజ్ఞప్తితో నెల గడువు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల సీజ్ చేసిన 9 షాపుల నుంచి అఫిడవిట్లు తీసుకుని అనుమతిస్తామని అన్నారు. భవిష్యత్తులో తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు కమిషనర్ రంగనాథ్. పాతబస్తీ, బేగంబజార్, ట్రూప్ బజార్, మదీన సెంటర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని..కరపత్రాల ద్వారా ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రచారం చేయాలని అన్నారు. వ్యాపార సముదాయాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని.. అగ్ని ప్రమాదాల వీడియోల ప్రదర్శనతో ప్రమాదాలపై అవగాహన పెంచాలని అన్నారు రంగనాథ్. సెల్లార్లను గోదాములుగా మార్చవద్దని.. సెల్లార్లలో స్టాక్, గ్రిల్స్, తాళాలు ప్రమాదకరమని హెచ్చరించారు.
నాంపల్లి ఘటనలో సెల్లార్ కారణంగానే ప్రాణ నష్టం సంభవించిందని.. సెల్లార్లను వాహనాల పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలన్న సూచించారు. ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని..స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల నిర్వహణపై దృష్టి పెట్టాలని అన్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లను వినియోగించాలని సూచించారు. విద్యుత్ సామర్థ్యానికి మించి వినియోగిస్తే ప్రమాదాల జరుగుతాయని అన్నారు.
పవర్ ప్యానెల్స్ దగ్గర అగ్ని వ్యాప్తి నివారణ చర్యలు అవసరమని.. విద్యుత్ లైట్లు, వైర్లకు దగ్గరగా మండే వస్తువులు ఉంచొద్దని సూచించారు. కింద షాపులు, పై నివాసాలున్న భవనాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏసీలు, ఛార్జింగ్ పాయింట్లతో విద్యుత్ లోడ్ పెరుగుతుందని అన్నారు. మదీన, బేగంబజార్ ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్లకు మార్గం కల్పించాలని.. సెల్లార్లలో వాచ్మెన్ కుటుంబాలు, క్యాంటీన్లు వద్దని స్పష్టం చేశారు.

## మహా ఉప ముఖ్యమంత్రిగా సునేత్రా పవార్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి
ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్‌సీపీ నేతలు శరద్ పవార్, ఆ పార్టీ ఎంపీ సుప్రియా సూలే ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. సునేత్ర పవార్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో రాష్ట్రంలో ఆ పదవిని చేపట్టిన తొలి మహిళగా ఆమె గుర్తింపు పొందారు. అజిత్ పవార్ ఇటీవల విమాన ప్రమాదంలో మరణించడంతో ఆయన స్థానంలో డిప్యూటీ సీఎం పగ్గాలను సునేత్ర చేపట్టారు.విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ చీఫ్ అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. రాజ్యసభ ఎంపీ అయిన ఆమె శనివారం ఉదయం ముంబైలోని విధాన్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్సీపీ ఎమ్మెల్యేలతో సునేత్రా పవార్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమెను ఆ పార్టీ శాసనసభా పక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభ లేదా శాసన మండలికి ఎన్నిక కాని వ్యక్తి కూడా మంత్రి పదవి చేపట్టవచ్చు. అయితే ఆ వ్యక్తి ఆరు నెలల్లోగా శాసనసభ సభలేదా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికవ్వాలి. దీనికి ముందు, శనివారం ఉదయం ఎన్‌సీపీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర పవార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. లెజిస్లేటివ్ బిల్డింగ్‌లో జరిగిన సమావేశంలో సునేత్ర పేరును ఎమ్మెల్యే దిలీప్ వాల్సే పాటిల్ ప్రతిపాదించగా, ఎన్‌సీపీ మంత్రి ఛగన్ భుజ్‌బల్ బలపచారు. అనంతరం ఏకగ్రీవంగా పార్టీ శాసనసభాపక్ష నేతగా సునేత్ర ఎన్నికయ్యారు. సునేత్ర పవార్ డిప్యూటీ సీఎం పదవితో చేపట్టంతో అజిత్ పవార్ చేపట్టిన శాఖలను కూడా ఆమెకు అప్పగించనున్నారని తెలుస్తోంది. అయితే అజిత్ పవార్ చేతిలోని ఆర్థిక శాఖను మాత్రం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తన వద్దే ఉంచుకోనున్నారని, దీనికి బదులుగా మరో శాఖను ఆమెకు అప్పగిస్తారని తెలుస్తోంది. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సునేత్ర పవార్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. ఈ బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం, దివంగత అజిత్‌దాదా పవార్ కలలను సాకారం చేసేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తారనే నమ్మకం తనుకుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

మొదటిపేజీ తరువాయి
కాగా, నిన్న శంషాబాద్ విమానాశ్రయంలో విదేశీ గంజాయిని డీఆర్ఐ అధికారులు పట్టుకున్న సంగతి తెలిసిందే. బ్యాంకాక్ నుంచి వచ్చిన నలుగురు ప్రయాణికుల వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి గంజాయి తీసుకునేందుకు వచ్చిన మరో ముగ్గురి అరెస్టు చేశారు.హైడ్రోపోనిక్ గంజాయి అనేది మట్టి లేకుండా ప్రత్యేక ప్రయోగశాలల్లో పెంచే గంజాయి రకం. ద్రవరూప పోషకాలు నేరుగా మొక్కల వేళ్లకు అందిస్తారు. కృత్రిమ ఉష్ణోగ్రత, వెలుతురు నియంత్రణతో మొక్కలు వేగంగా పెరుగుతాయి. ఇది సాధారణ గంజాయితో పోలిస్తే మత్తు శాతం ఎక్కువగా ఉంటుంది. ఇందులో ఉండే ౹ౕ౨ఐ (టెట్రాహైడ్రోకెన్నబినోల్) శాతం ఎక్కువగా ఉండటంతో, ఇది కొకైన్‌తో సమానమైన మత్తు కలిగిస్తుంది.హైడ్రోపోనిక్ గంజాయి విదేశాల నుంచి.. ప్రధానంగా థాయ్‌లాండ్ నుంచి అక్రమంగా భారత్‌కు రవాణా అవుతుంటుంది. కొన్ని దేశాల్లో గంజాయి సాగుపై నిషేధం లేకపోవడం వల్ల స్మగ్లింగ్ ముఠాలు దీన్ని ఆసరాగా తీసుకుంటున్నాయి. ఈ గంజాయి ధర ఒక్క కిలోకు రూ. కోటి వరకు పలుకుతోంది. మహిళలను క్యారియర్లుగా ఉపయోగించి గంజాయిని రవాణా చేస్తున్నారు.

## దేవదేవుడికి అపచారం చేసి అబద్దాలా కల్తీ జరగలేదని ఇంకా దబాయింపులా

- వైసిపి మూల్యం చెల్లించుకోక తప్పదు
-సంబరాలు చేసుకోవడంపై మండిపడ్డ మంత్రి కేశవ్

కోట్లాదిమంది హిందువుల నమ్మకాన్ని దెబ్బతీసి, కల్తీ నెయ్యితో లడ్డూలను తయారు చేయించి అక్రమాలకు పాల్పడ్డ వైకాపాను దేవుడు కూడా క్షమించడని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దేవుడి మీద వారికి విశ్వాసం లేకపోవచ్చుగానీ, భక్తులుగా మాకు విశ్వాసం ఉందని అన్నారు. టీటీడీ లడ్డూ కల్తీ వ్యవహారంలో వైసీపీకి ఎలాంటి క్లీన్ చిట్ రాలేదని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వైసీపీ తమకు క్లీన్ చిట్ వచ్చినట్లు చేసుకుంటున్న ప్రచారం పూర్తిగా అసత్యమని, దేవదేవుడి విషయంలో పాపం చేసి సంబరాలు చేసుకోవడానికి ఆ పార్టీ నేతలకు సిగ్గుండాలని విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం స్వామివారి లడ్డూ పవిత్రతను కాపాడేందుకు అనేక పకడ్బందీ నిబంధనలు పెట్టిందని.. కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ నిబంధనలను సడలించి కల్తీకి బీజం వేసిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే 2022లో సీఎఫ్‌టీఆర్ఐ నెయ్యి పేరిట సరఫరా అయిన పదార్థాల్లో జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారించిందని.. ఆ నివేదికను నాటి వైసీపీ ప్రభుత్వం తొక్కిపెట్టడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మంత్రి విమర్శించారు. దేవుడి ప్రసాదానికి ముడిసరకు పంపిణీని ఆర్థిక అంశంగా మాత్రమే గత పాలకులు చూశారన్నారు. వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు హవాలా మార్గంలో వచ్చిన డబ్బు ఎవరెవరికి వెళ్లిందో తేలాల్సి ఉందన్నారు. దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ల్యాబ్ అయిన ఎన్‌డీడీబీ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు జంతు అవశేషాలు ఉన్నాయని నిర్ధారణ చేసిన అంశాన్నే సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారని.. ఇదే విషయం సిట్ అనుబంధ ఛార్జ్ షీట్ 35వ పేజీలో స్పష్టంగా ఉందని మంత్రి వివరించారు. వైసీపీ చెబుతున్నట్లుగా క్లీన్ చిట్ ఎక్కడ వచ్చిందో వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని పయ్యావుల కేశవ్ డిమాండ్ చేశారు. చేసిన తప్పుకు క్షమాపణలు కోరాల్సింది పోయి, తప్పే జరగనట్లు ప్రజలను మోసం చేయాలనుకోవడం దుర్మార్గమన్నారు. చేసిన పాపానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి అసత్యాలు ప్రచారం చేస్తారా అంటూ ౹÷ర్ అయ్యారు. జరుగుతున్న విపరీత ప్రచారాలు చూసి తట్టుకోలేకే వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నామే తప్ప.. తిరుమల శ్రీవారి విషయంలో రాజకీయం చేసే ఉద్దేశం తమకు లేదని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. క్లీన్‌చీట్ అంటూ ఆ పార్టీ చేసుకునేది అసత్య ప్రచారమని మండిపడ్డారు. లడ్డూ పవిత్రతను కాపాడేందుకు తెదేపా ప్రభుత్వం అనేక నిబంధనలు ప్రవేశపెట్టింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక నిబంధనలు సడలించి కల్తీకి బీజం వేసింది. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు అంత తేలిగ్గా వదలిపెట్టరు. ఈ వ్యవహారాన్ని నడిపించిన వారెవరో తేలాల్సిందే. సీఎం కుప్పం పర్యటన అనంతరం కఠిన చర్యలు తీసుకుంటారు. తిరుమలలో ప్రక్షాళన కొనసాగాల్సిందే. కల్తీ నెయ్యి వ్యవహారంలో ఇంకా చాలా అంశాలు బయటకు రావాల్సి ఉంది. నెయ్యి కల్తీ జరిగిందని 2022లోనే తేల్చారు. ఆ నివేదికను తొక్కిపెట్టి అప్పటి వైకాపా ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఎందుకు చర్యలు తీసుకోలేదో ఆ పార్టీ సమాధానం చెప్పాలి. దేవదేవుడి పట్ల వారికి నమ్మకం లేదనుకోవాలా? అని మంత్రి పయ్యావుల అన్నారు.

## జిహెచ్ఎంసి బడ్జెట్కు ఆమోదం

### రూ.11,460 కోట్ల బడ్జెట్ ప్రకటన
### ఫిబ్రవరి 10తో ముగియనున్న పదవీకాలం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. గ్రేటర్ పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది. బడ్జెట్ పద్దుల్లో జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లుగా చూపారు. ఇందులో జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057కోట్లు, రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు, జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లుగా చూపారు. కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లుగా చూపారు. విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లుగా ప్రకటించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు.

## కెసిఆర్‌కు నోటీసుల పేరుతో వేధింపులు

### నేడు తెలంగాణలో నిరసనలకు కెటిఆర్ పిలుపు

సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కేసీఆర్‌ను వేధిస్తున్నందుకు నిరసనగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపునిచ్చింది. ఈ మేరకు నేతలు నిరసన ప్రదర్శనలు చేయాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రమంతటా శాంతియుతంగా ఆందోళనలకు దిగాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 12 వేలకుపైగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని సూచించారు. నిరసనల్లో భాగంగా ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీలు నిర్వహించనున్నాయి. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నారు. ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేయనున్నారు. మాజీ మంత్రులు, సీనియర్ నేతలు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేయాలని, పోలీసులతో ఘర్షణలు వద్దని సూచించారు.

## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

**- కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు**
**- సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే. అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 1, 2026

# ముగిసిన నామినేషన్ల పర్వం

# అభ్యర్థుల టెన్షన్.. ప్రజల అటెన్షన్

**మారంపల్లి సత్యం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

- **ముగిసిన నామినేషన్ల పర్వం**
- **ఉపసంహరణ సమయానికి బీ ఫారాలు**
- **అభ్యర్థుల ఎంపికలో ప్రధానపార్టీల ఎత్తుగడలు**
- **నామపత్రాలు సమర్పించిన ఆశావహులు**

జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ ముగిసింది. ఇక ప్రధాన రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఆశావహులు ప్రచారంపై దృష్టిసారించారు. కాగా నామినేషన్ల స్వీకరణ ముగిసినప్పటికీ ప్రధానపార్టీలు అభ్యర్థుల జాబితాను విడుదల చేయలేదు. తమకే టికెట్ వస్తుందనే నమ్మకంతో ఓవైపు ఆశావహులు నామినేషన్లు దాఖలు చేయగా...మరోవైపు నామినేషన్ల ఉపసంహరణ సమయం వరకు వేచిచూసే ఆలోచనతో ఆయా పార్టీలు ఉన్నాయి. ప్రత్యర్థి పార్టీల కదలికలు, ఆశావహులు, అభ్యర్థుల ఎంపికను క్షుణ్ణంగా గమనిస్తున్నాయి. జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లోని 136 వార్డులకు ఎన్నికలు జరుగుతున్నాయి.

**▪ నాయకుడికి నచ్చినోళ్లకే టికెట్లు**

రాజకీయ పార్టీలకు అంకితమై పనిచేసిన పనిచేస్తున్న అభ్యర్థులకు టికెట్లు వస్తాయి అనే ఆశ ఏ పార్టీ కార్యకర్తకు లేదు.

దశాబ్దాలుగా తను నమ్ముకున్న పార్టీకి పనిచేసినప్పటికీ గెలుపుకు కావలసింది డబ్బు.

**▪ డబ్బున్న వారికే టికెట్లు ఇచ్చే ఆలోచనలో అన్ని పార్టీల నాయకులున్నారు**

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలుకు సమయం లేకపోవడంతో ఆశావహులు హైరానా పడుతూనే తమ నామినేషన్లను సమర్పించారు.

**▪ నామినేషన్లు దాఖలు చేసుకోవాలని కొందరికి ఆయా పార్టీలు అంతర్గతంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ బీ ఫారాలు ఇచ్చే విషయంలో**




**మాత్రం తాత్సారం చేస్తున్నాయి**

నామినేషన్ల ఉపసంహరణ సమయానికి ముందు అభ్యర్థులకు బీఫారాలు ఇచ్చేందుకు పార్టీలు ఏర్పాట్లు చేసుకుంటున్నాయి.
ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల జాబితా విడుదల కానప్పటికీ అంతర్గతంగా గ్రీన్ సిగ్నల్ లభించిన అభ్యర్థులు మాత్రం పార్టీల పేరుతో నామినేషన్లు దాఖలు చేశారు.
బీ ఫారాల కేటాయింపులో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాజకీయ పక్షాలు బీ ఫారాల విషయంలో సేఫ్ గేమ్ ఆడుతున్నాయి. ఈక్రమంలో పలువురు అభ్యర్థులు వివిధ సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

**▪ పార్టీ టికెట్ .. కాకపోతే స్వతంత్రంగా**

జిల్లాల్లోని మున్సిపాలిటీల్లో కొందరు ఆశావహులు ఒక పార్టీ నుంచి టికెట్లు కోసం ప్రయత్నాలు చేస్తూనే మరో పార్టీలోనూ టికెట్ విషయంలో టచ్ లో ఉంటున్నారు. ఈ పార్టీలో కాకపోతే ఆ పార్టీలో..
లేదంటే స్వతంత్రంగా అనే విధంగా ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు.
అయితే ఆయా పార్టీలు సైతం తమకు అనుకూలంగా ఉంటున్న అభ్యర్థి, ప్రత్యర్థి పార్టీని వీడి తమ పార్టీ అభ్యర్థిత్వానికి రాకపోతాడా అనే లెక్కలతో గేమ్ ఆడుతున్నాయి.
ప్రత్యర్థిపార్టీల కదలికలను, అభ్యర్థులను ఎంపికను పార్టీలు క్షుణ్ణంగా గమనిస్తున్నాయి. ఆశావహులు జంపింగ్ జపాంగ్‌ల విషయమై ఆలోచన చేస్తున్నప్పటికీ పార్టీలు సైతం జంపింగ్‌లను ప్రోత్సహించే విధంగా వ్యవహరిస్తున్నా యి.

ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన అభ్యర్థుల జాబితా ఇదేనంటూ సోషల్‌మీడియాలో వైరల్ చేస్తున్నాయి.
కాగా అభ్యర్థుల ఎంపిక విషయమై మూడురోజులుగా నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో సమావేశాలు జరుగుతున్నాయి.
మరోవైపు బీజేపీ కోర్ కమిటీ సైతం తమ పార్టీ ఒక వార్డుకు ముగ్గురి చొప్పున ఆశావహుల జాబితాను రాష్ట్రనాయకత్వానికి సమర్పిం చిందని ప్రచారం జరుగుతోంది.

బీఆర్ఎస్ అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తోంది.

**▪ నో డ్యూ కోసం పడరాని పాట్లు**

జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీల్లో నో డ్యూ సర్టిఫికేట్ల కోసం ఆశావహులు క్యూ కట్టడంతో జాతరను తలపించింది.

**▪ మున్సిపాలిటీల్లో అన్ని పార్టీల నుంచి టికెట్ల కోసం వచ్చి దరఖాస్తులు సుమారు వెయ్యికిపైగా ఉన్నాయి. దీంతో అత్యధిక మంది నో డ్యూ సర్టిఫికెట్ల కోసం క్యూ కట్టారు**

ఈనెల 29వ తేదీ వరకే 483 మంది నో డ్యూ సర్టిఫికేట్లు సమర్పించి నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల చివరిరోజు మరింత ఎక్కువ సంఖ్యలో ఆశావహులు నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో మున్సిపల్ కార్యాలయాల్లో నో డ్యూ సర్టిఫికెట్ల కోసం సందడి నెలకొంది.

**▪ ప్రణాళికతో ప్రచారం చేస్తున్న పార్టీలు**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ముగియడంతో ఒకవైపు అభ్యర్థులు, ఆశావహులు, ప్రధాన రాజకీయ పక్షాలు ప్రచారంపై దృష్టి సారించాయి.
వార్డుల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నాయి. వాల్ పోస్టర్లు, కరపత్రాలు, పోల్ చీటీలు, బ్యానర్లు, ఫ్లకార్డులు, కండువాలు, ఫ్లెక్సీలు ఇలా ప్రచార సామగ్రిని తయారు చేసుకుంటున్నాయి.
పలు రాజకీయ పార్టీలు ప్రచార రథాలను ఇప్పటికే సిద్ధం చేసుకున్నాయి. స్టార్ క్యాంపెయినర్లతో ప్రచారం నిర్వహించడానికి షెడ్యూల్ ఖరారు చేస్తున్నాయి. మున్సిపాలిటీలో ప్రధాన సమస్యలు గుర్తిస్తున్నాయి. వార్డుస్థాయిలో నెలకొన్న సమస్యలను సైతం అధ్యయనం చేసి ప్రచారంలో హామీనిచ్చి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నాయి. దీంతో మునుముందు రోజుల్లో కాలనీలు, మున్సిపాలిటీలు ప్రచారంతో హోరెత్తనున్నాయి.

**▪ జిల్లాలో 1,371 నామినేషన్లు**

జగిత్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గత మూడు రోజులుగా నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ కార్యక్ర మంలో 1,029 మంది అభ్యర్థులు, 1,371 నామినేషన్లు సమర్పించినట్లు శుక్రవారం కలెక్టర్ కార్యాలయ అధికారులు ప్రకటించారు.

ఇందులో జిల్లాలోని జగిత్యా ల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి మున్సిపాలిటీలు కలిపి

- **కాంగ్రెస్ 519**
- **బీజేపీ 289**
- **బీఆర్ఎస్ 289**
- **సీపీఐ (ఎం) 3**
- **సీపీఐ 4**
- **ఎఐఎంఐఎం 46**
- **బీఎస్పీ 1**
- **ఏఏపీ 5**
- **జనసేన 31**
- **ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ 11**
- **ఇతరు లు 149 .. నామినేషన్లు దాఖలు**

**చేసినట్లు ప్రకటించారు.**

- **ధర్మపురి మున్సిపా లిటీలో 113 నామినేషన్లు.**
- **జగిత్యాలలో 530 నామినేషన్లు.**
- **కోరుట్లలో 337 నామినేషన్లు.**
- **మెట్‌పల్లిలో 291 నామినేషన్లు**
- **రాయికల్‌లో 100 నామినేషన్లను**

**.. అధికారులు స్వీకరించారు.**

మూడు రోజులు సాగిన నామినేషన్ల పర్వంలో అభ్యర్థులు పార్టీలతో పటు ప్రజలు కూడా ఉత్కంఠగా కాలం గడిపారు.
పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థుల్లో డబ్బున్న వారెవరు అనే చర్చ ప్రధానంగా కొనసాగుతున్నది.
ఒక్క కౌన్సిలర్ సీటు కొరకే అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయడానికి సిద్ధం అంటూ అభ్యర్థులు చెబుతున్న విషయాన్ని ప్రజలు శ్రద్ధగా ఆలకిస్తున్నారు.

**▪ రాజకీయ పార్టీల నినాదాలు సిద్ధాంతాలు ఎలా ఉన్నా.. అభ్యర్థుల నుంచి డబ్బు ఎంత వస్తుందో ఎలా వస్తుందో అంటూ ప్రజలు లెక్కలేసుకుంటున్నారు**

కౌన్సిలర్లుగా గెలిచిన తర్వాత చైర్మన్ పదవి చేపట్టడానికి ఎన్ని కోట్లు ఖర్చు అయినా సరే సిద్ధం అంటూ ప్రకటిస్తున్న అభ్యర్థులను ప్రజలు జాగ్రత్తగా గమనిస్తున్నారు.
ఈ మున్సిపల్ ఎన్నికలు ప్రధానంగా డబ్బు చుట్టే తిరుగుతున్నాయి.
ప్రాంతీయవాదాలు, జాతీయ వాదాలు, ప్రజాకర్షక పథకాలు, నినాదాలు ఎలా ఉన్నా అభ్యర్థులు వారి ఆర్థిక స్థితి మాత్రమే లెక్కించబడుతున్నది.
ప్రజల్లో పలుకుబడి ఉన్నప్పటికీ, వార్డుల్లో నాయకులు సంబంధాలు కలిగి ఉన్నప్పటికీ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నప్పటికీ, సమయమిచ్చి సేవ చేసినప్పటికీ ఒక్క ఓటుకు ఎవరు ఎంత ఎక్కువ ఇస్తారో వారికే మా ఓటు అంటూ ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారు.
ఈ ఎన్నికల్లో గెలిచేది ప్రాంతీయ పార్టీలు కాదు జాతీయ పార్టీలు కాదు.

**▪ ఈఎన్నికల్లో గెలిచేది డబ్బు మాత్రమే**

## కుటుంబం ఆత్మహత్య

### ▪ సూసైడ్ నోట్ లో కీలక విషయాలు

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



మేడ్చల్ జిల్లా చర్లపల్లిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. చెంగిచర్లకు చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ విజయ (35), తన ఇద్దరు పిల్లలు విశాల్ (17), చేతన (18) తో కలిసి చర్లపల్లి-ఘట్ కేసర్ రైల్వే స్టేషన్ల మధ్య రైలుకు ఎదురెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. విజయ పార్క్ చేసిన కారులో లభించిన సూసైడ్ నోట్ లో 'నా జీవితం నచ్చట్లేదు.. బతకాలని ప్రయత్నించినా నా వల్ల కావడం లేదు. పిల్లల్ని వదిలి వెళ్లడం నాకు ఇష్టం లేదు. నాతో పాటే పిల్లలను తీసుకువెళ్తున్నా.. క్షమించు అమ్మా' అని రాసి ఉంది. కుటుంబంలో ఆర్థిక సమస్యలు లేవని, భర్త సురేందర్ రెడ్డి దుబాయ్ లో ఉంటున్నారని విజయ తల్లి తెలిపారు. కుటుంబ సభ్యుల అన్యోన్యత ఉన్నా విజయ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనేది మిస్టరీగా మారింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సిట్ విచారణకు కేసీఆర్ హాజరు కానున్నారు !

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు హాజరు కావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. పార్టీ నేతలు, న్యాయవాదులతో సుదీర్ఘ చర్చలు తర్వాత రాజకీయంగా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదన్న ఉద్దేశంతో విచారణకు హాజరవడమే మంచిదని నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం మూడు గంటలకు విచారణ కాబట్టి ఉదయం ఆయన నందినగర్ నివాసానికి వచ్చే అవకాశం ఉంది.
సిట్ విచారణకు కేసీఆర్ హాజరయ్యే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ప్రభుత్వ తీరుకు, సిట్



దర్యాప్తుకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేపట్టాలని శ్రేణులకు సూచించింది. నందినగర్ పరిసరాల్లో భారీగా కేడర్ మోహరించే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. విచారణ జరుగుతున్న సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నందినగర్ వెళ్లే దారులన్నింటినీ పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకునే అవకాశం ఉంది.
ప్రభుత్వం కక్షపూరితంగానే తమ నేతను వేధిస్తోందని ..తెలంగాణ సాధించిన నేతకు అవమానం.. తెలంగాణ ఆత్మగౌరవానికి భంగం అని బీఆర్ఎస్ అంటోంది. ఆ కోణంలోనే నిరసనలు చేపట్టనున్నారు. సిట్ మాత్రం నోటీసుల ప్రకారం ప్రశ్నించనుంది. ఇదే తరహాలో ఇప్పటికే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులను ప్రశ్నించింది. వారి వాంగ్మూలాల ఆధారంగానే కేసీఆర్ ను ప్రశ్నించే అవకాశం ఉంది.

## వాట్సప్ హద్దులు దాటితే కఠిన చర్యలు

### ▪ అనుచిత వ్యాఖ్యలు చేస్తే చర్యలు..మేడ్చల్ సిఐ

**కరుణాకర్ మల్లి గారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ, ఎల్లంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వాట్సాప్ గ్రూపుల్లో అనుచిత వ్యాఖ్యలు లేదా ఇతర పార్టీలను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వాట్సాప్ గ్రూపులపై పోలీసుల నిఘా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలను కాపాడే ఉద్దేశ్యంతో చేశారు.





## అభ్యర్థులు ఖర్చుల బిల్లులు సమర్పించాలి

### ▪ ఎన్నికల అధికారుల స్పష్టీకరణ

**మారంపల్లి సత్యం, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

మెట్పల్లి మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ల సరళిని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్, పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని, చేసిన ఖర్చులకు సంబంధించిన బిల్లులను తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పాటించడం దీని ముఖ్య ఉద్దేశ్యం.

## బడ్జెట్ ఆమోదంలో కాంగ్రెస్ విఫలం

## మరోమారు అమెరికాకు తప్పని షట్‌డౌన్

**కరపత్రం ప్రతినిధి వాషింగ్టన్,జనవరి31**

అమెరికా ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ అయింది. 2026 బడ్జెట్ ఆమోదానికి విధించిన గడువు అర్ధరాత్రితో ముగియడంతో ప్రభుత్వ కార్యకలాపాలు పాక్షికంగా నిలిచి పోనున్నట్లు అంతర్జాతీయ మీడియా శనివారం వెల్లడించింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించడంలో కాంగ్రెస్ విఫలం కావడంతో ప్రభుత్వం మరోసారి షట్ డౌన్ లోకి వెళ్లిపోయింది. 2026 సంవత్సరానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఆమోదించడానికి అర్ధరాత్రి వరకూ గడువు ఉన్నా.. ఆ లోపు దాన్ని కాంగ్రెస్ ఆమోదించలేకపోయింది. ఈ నేపథ్యంలో నిర్ణీత గడువును కాంగ్రెస్ దాటవేయడంతో ప్రభుత్వం శనివారం పాక్షికంగా షట్ డౌన్ అయింది. దీంతో పలు సేవలు నిలిచిపోబోతున్నాయి. షట్‌డౌన్ స్వల్పకాలికంగా ఉండవచ్చని సెనేటర్లు చెబుతున్నారు. మరోవైపు గడువుకు ముందు బడ్జెట్ పై ఎలాంటి ఒప్పందం కుదరకపోవడంతో, తాత్కాలిక లేదా పూర్తి-సంవత్సర నిధుల చర్యను కాంగ్రెస్ ఆమోదించే వరకు కీలకం కాని పలు ప్రభుత్వ కార్యకలాపాల్ని నిలిపేస్తున్నారు. సభ తిరిగి సమావేశం అయ్యాక సెనేట్ మద్దతు ఉన్న ఒప్పందాన్ని ఆమోదించడానికి తగినంత మద్దతును కూడగట్టడానికి చట్టసభ సభ్యులు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో ?. అమెరికాలో దాదాపు మూడో వంతు ప్రభుత్వ కార్యకలాపాలు ప్రభావితమయ్యాయి. విద్య, ఆరోగ్యం, గృహ నిర్మాణం, రక్షణను నిర్వహించే అనేక ఏజెన్సీలలో షట్‌డౌన్ చర్యలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ విభాగాలు రాత్రికి రాత్రే షట్‌డౌన్ ప్రణాళికలను అమలు చేయడం ప్రారంభించాలని భావించాయి. కానీ ఇది తాత్కాలికమేనన్న అంచనాలతో ఆ ప్రతిపాదన విరమించుకున్నాయి. వచ్చే వారం ప్రారంభంలో కాంగ్రెస్ ఊహించిన విధంగా ప్యాకేజీని ఆమోదిస్తే, కొన్ని రోజుల్లో నిధుల పునరుద్ధరణ ఉంటుందని అంచనా వేస్తున్నారు. షట్‌డౌన్ కొనసాగితే మాత్రం పదివేల మంది ప్రభుత్వ కార్మికులు జీతం లేని సెలవును ఎదుర్కోవలసి రావచ్చు, లేదా నిధులు అందేవరకు జీతం లేకుండా పని చేయాల్సి రావచ్చు.

# రామాయపల్లి గ్రామం లో పార్ధం పోచమ్మ ఆరోగ్యంతో చనిపోయిన కుటుంబ సభ్యులకు 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేసిన

## – సర్పంచ్ పావని మహేందర్

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట జనవరి 31**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం రామాయపల్లి గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పార్ధం పోచమ్మ శనివారం ఉదయం మరణించడంతో రామాయపల్లి సర్పంచ్ పావని మహేందర్ ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా పార్ధం పోచమ్మ అనారోగ్యంతో బాధపడుతూ నిన్ను ఆసుపత్రుల లో చికిత్సలు చేయించుకున్న కూడా చివరికి ఆమె శనివారం ఉదయం మరణించడం జరిగిందని నిరుపేద కుటుంబమైన ఆమె కుటుంబ సభ్యులకు తనకు తోచే విధంగా 5000 రూపాయలను ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆమె మరణంతో బుడగ జంగాల








కాలనీలో విషాదఛాయలుఅల్ముకున్నాయి ఆమె నిత్యం అందరితో కలిసి మెలిసి ఉంటూ ఆప్యాయతకంగా మాట్లాడు తూ ఉండే ఆమెకు భగవంతుడు తన ప్రక్రియలో భాగంగా మానవుని జన్మ పుట్టించడం భగవంతుని బాధ్యతని మరల పుట్టించిన మానవ జన్మను మళ్లీ తీసుకువెళ్లడం కూడా భగవంతుని లీలలేనని మానవుడు పుట్టేటప్పుడు ఏమి తీసుకు రాలేదని చనిపోయిన తర్వాత ఏమి వెంట తీసుకు వెల్లబోరని అందరికీ తెలిసే నిత్య సత్యమేనని జీవితకాలం ఉండనాలు మానవులు పగ పంటలు ఆస్తులు అంతస్తులు మావే అనే గర్వంతో మానవజీవి బ్రతుకుతున్న సమాజంలో మానవులు ఆలోచించి మానవతా దుఃఖంతో ఎంతో కొంత సహాయ మానవులకు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా తమకు తోచే విధంగా ప్రేమ ఆపాతలతో మాట్లాడి మానవ సమాజంలో మానవునికి విలువ ఉన్నది అనే స్వభావంతో అందరం కలిసి మెలిసి ఉండి బ్రతికిన రోజుల్లో భగవంతుని తలుచుకుంటూ సుఖ సంతోషాలతో ఉండాలని మరణించిన పార్ధం పోచమ్మ ఆత్మకు శాంతి చేకూరాలనివారు తెలియజేశారు

# చంద్రబాబు జపం చేయందే పూట గడవని బిఆర్ఎస్ నేతలు - వంచ శ్రీనివాస్ రెడ్డి

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 31**
తెలంగాణ ఏర్పడి 11 సంవత్సరాలు దాటిన, రాజకీయ ఇబ్బంది ఎదురైన ప్రతిసారి చంద్రబాబు నాయుడుని బూచిగా చూపించి, జపం చేస్తూ పూట గడుపుకుంటున్న బిఆర్ఎస్ నేతలు ఎంతకాలం సెంటిమెంటుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తారని తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. సాగునీటి ప్రాజెక్టులు, గురుదక్షిణ కింద చంద్రబాబు నాయుడుకు రేవంత్ రెడ్డి అప్పనంగా ధారబోస్తున్నాడని, తెలంగాణ నదీ జలాలను చంద్రబాబు నాయుడు దోచుకెళ్తున్నాడని బిఆర్ఎస్ నేతలు ఆరోపించడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ నేతలకు చంద్రబాబు నాయుడుని బూఛీగా చూపించడం కొత్త కాదని, తెలంగాణ




సెంటిమెంట్ కనుమరుగైతే బిఆర్ఎస్ నేతలకు పుట్టగతులు ఉండవని రాజకీయ వ్యూహంలో భాగంగా చంద్రబాబు నాయుడుని ముడి సరుకుగా వాడుకోవడం బిఆర్ఎస్ నేతలకు అలవాటైందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో అగ్గిపుల్ల దొరకలేదని బ్రతికి బయటపడ్డ హరీష్ రావు కూడా చంద్రబాబు నాయుడుని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందన్నారు. రెండుసార్లు తెలంగాణ కోసం లేఖలు ఇచ్చిన చంద్రబాబు నాయుడు ఏ విధంగా తెలంగాణకు అన్యాయం చేసిండో హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. నోటికి వచ్చింది తడవుగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు.

పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు పెండింగ్ ప్రాజెక్టుల గురించి మాట్లాడకుండా, వాటిని పూర్తి చేయకుండా, కమిషన్ల కోసం కొత్త ప్రాజెక్టులను తెరపైకి తెచ్చి ఎకరా పారించకుండా రైతులను మోసం చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాదా అనీ ,సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదని గ్రహించాలనీ ,రాష్ట్రాన్ని దోచుకొనీ ,ఎన్నో అరాచకాలు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఇప్పుడు డైవర్షన్ రాజకీయాల కోసం నీతులు చెబుతున్నారని వంచ శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగించి ప్రజలకు తీరని నష్టం చేసిన బిఆర్ఎస్ నేతలు ప్రజలకు హరికథలు చెప్పడం కాదు, నిజాలు చెప్పాలి. అబద్దాలతో సెంటిమెంట్ రగిలించి తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తే తెలంగాణలో ఉనికి లేకుండా బి ఆర్ ఎస్ పార్టీ కనుమరుగు కావడం ఖాయ మన్నారు. చంద్రబాబు నాయుడుని విమర్శించి మీ ఉనికిని కోల్పోతున్నారని, మీ విష ప్రచారం తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎదగకుండా ప్రాంతీయ విభేదాలు, కుట్రలు చేస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి శంకరగిరి మాన్యాలు తప్పవు అన్నారు.

# 39వ డివిజన్‌లో రోజురోజుకీ మారుతున్న రాజకీయ సమీకరణలు

## – కాంగ్రెస్ డివిజన్ అభ్యర్థిగా తిప్పారపు మానస శరత్

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**
రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో రోజురోజుకీ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన విశ్వసనీయ సమాచారం ప్రకారం, రామగుండం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు 39వ డివిజన్‌లో తిప్పారపు శ్రీనివాస్ కోడలు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తిప్పారపు మానస శరత్ కు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తున్నట్లు డివిజన్‌లో కీలక నేత ఆకుల అరుణ్ స్పష్టంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆకుల అరుణ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయాలకు అనుగుణంగా, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మార్గదర్శకత్వంలో 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. తిప్పారపు శ్రీనివాస్ నాయకత్వంలో డివిజన్ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు. అలాగే 39వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతా ఐక్యతతో తిప్పారపు మానస శరత్ వెంటే నిలబడి, ఇంటింటికీ వెళ్లి పార్టీ విధానాలను ప్రజలకు వివరించడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా పని చేస్తామని స్పష్టం చేశారు. డివిజన్‌లోని ప్రజల మధ్య కూడా కాంగ్రెస్ పార్టీకి అనుకూల వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీపై ప్రజలకు ఉన్న విశ్వాసం కారణంగా ఈసారి 39వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా చూస్తే, 39వ డివిజన్ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుండగా, తిప్పారపు మానస శరత్ కు అభ్యర్థిత్వం మరింత బలపడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందనే విశ్వాసం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# పుట్టినఆడపిల్లకు అండగా ఉంటూ ఆర్టిక సహాయాన్ని అందజేస్తా

## – శివంపేట మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా

**కరపత్రం ప్రతినిధివెల్దుర్తి మాసాయిపేట జనవరి 31**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గశివంపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల లో ప్రముఖ సంఘసేవకులు గౌరవ తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఎన్నికల హామీలో భాగంగా గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు తన స్వంత నిధులనుండి పదిహేను వేల రూపాయలు అందిస్తానని తెలియచేసినందున శనివారం నాడు గ్రామానికి చెందిన కర్రే బేబిషాలిని భర్త నవీన్ లకు పుట్టిన ఆడబిడ్డకు శివంపేట మండల కేంద్రంలోని గ్రామస్థుల సమక్షములో అందచేయడం అందజేయడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ తన తల్లిదండ్రులు



అయినటువంటి పబ్బ స్వరూప పబ్బ రమేష్ గుప్తా ఆశీర్వాదసూచన నేను గ్రామంలో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు పదిహేను వేల ఇండియాన్ బ్యాంక్ బాశీడ్ శనివారం నాడు అందించడం చాల సంతోషంగా ఉంది రూపాయలు ఆ అడా పిల్లకు చదువుల నిమిత్తం గాని, పెళ్ళికి గాని భరోసాగా ఉంటదని తెలియజేయడం జరిగిందనిఅలాగే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని చెప్పడం జరిగింది కదా కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేష్, ఉప్ప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, పెద్ద గొట్టిముక్కుల సర్పంచ్ నవీన్ , గ్రామా అధ్యక్షులు లక్ష్మి నర్సయ్య వార్డు సభ్యులు ముయ్యడ్డి ముత్యాలు కొవ్వురి యాదగిరి రెడ్డిపల్లి అశోక్ పెద్దగోని శ్రీనివాస్,పెద్దకోలా విక్రమ్, మాజీ పాలకవర్గం సభ్యులు పోచగౌడ్, కొండల్, సింహం , రామాగౌడ్, వెంకటేష్ వరగంటి రమేష్ పైనం యాదగిరి, అశోక్, గొండ స్వామి, నాగరాజు, జంగం నగేష్ , జంగం సురేష్ , పెద్ద కోల్ల ప్రవీణ్ , పోచయ్య ,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన మొట్టల అనూష మహేష్

## – పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన చల్మెడ

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణానికి చెందిన హోమ్ టౌన్ రెస్టారెంట్స్ అధినేత మొట్టల మహేష్,తన భార్య



న్యాయవాది మొట్టల అనూష శనివారం బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ తరపున పదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు మొట్టల అనూష మహేష్ తెలిపారు.

# గెలుపుదిశగా ఉల్లంగుల

## – 10వ డివిజన్ లో సర్వే రిపోర్ట్
## – కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తే గెలిచే అవకాశాలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**
సౌమ్యుడు.. అందరిని ఆప్యాయంగా పలకరించే ఉల్లంగుల రమేష్ కు రామగుండం కార్పొరేషన్ 10వ డివిజన్ నుండి కాంగ్రెస్ బి ఫామ్ ఇస్తే గెలిచే అవకాశాలు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇటీవల చేపట్టిన సర్వేలో ప్రజలు పూర్తిగా మద్దతు తెలిపారు. డివిజన్ లో ఎవరికి ఏ సమస్య ఉన్నా.. రమేష్ ముందుండి



తీర్చాడు. సౌమ్యుడిగా, ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్న రమేష్ కు టికెట్ ఇస్తే ప్రజలు గెలిపిస్తారని చేసింది. ఇప్పటికే ప్రచారంలో ముందున్న రమేష్ ను చూసి ప్రత్యర్థులు ఎలా అనే ఆలోచనలో పడ్డట్టు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ.. అందరికి పరిచయస్థుడిగా ఉన్న రమేష్ గెలుపు పద్యమానికి అంటున్నారు. ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని రమేష్ తెలిపారు.

# కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ జనవరి 31**
కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గడ్డం సుధాకర్ జన్మదిన వేడుకలను టీఎన్జీవోల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏవో గడ్డం సుధాకర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. జిల్లా ఉద్యోగులందరికీ సమర్థవంతంగా సేవలందిస్తూ పరిపాలనలో ప్రత్యేక గుర్తింపు పొందారని ప్రశంసించారు.
ఈ కార్యక్రమంలో భాగంగా టీఎన్జీవోలు ముద్రించిన డైరీలను రెవెన్యూ ఉద్యోగులకు అందజేశారు. కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘ్యం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హరేమేందర్ సింగ్, విజయ్ మాధవి, రాజేష్ భరద్వాజ్, కమలాకర్, హస్గర్, శ్రీనివాస్ రెడ్డి, రాజమల్లయ్య, పత్యం శ్రీనివాస్, జగన్ గౌడ్, తిరుమల్ రావు, రాజేశ్వరరావు, మల్కా రాజు, బషీరు, లచ్చున్న, శంకర్ నారాయణ, సాయి బాలాజీ, కిషన్‌లతో పాటు పలువురు రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు

# సొంత గూటికి చింతల సతీష్



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని జనవరి 31:**
బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాంట్రాక్టర్ చింతల సతీష్ బిఆర్ఎస్ పార్టీని వీడి తన సొంత పార్టీ ఐన కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. మల్లికార్జున నగర్ తొలి కౌన్సిలర్ కవ్వంపల్లి కనకలక్ష్మి దేవేందర్ కూడా ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నెలకంటి రామ్ ని కార్పొరేటర్ గా గెలిపించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, మాజీ కార్పొరేటర్ బొమ్మక రాజేష్ శైలజ, 38వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి నెలకంటి రామ్, సింహాచలం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కనకలక్ష్మి, వాణి, అఖిల్, రాహుల్ శ్రీనివాస్, నీలం అమర్నాథ్, తలారి వెంకటేష్, దాసరి వెంకట్, తూడిచెర్ల సతీష్, బొమ్మకు రాము, కోడం కిరణ్, తలారి కిరణ్, దార రాకేష్, గుల్లయోగి తదితరులు పాల్గొన్నారు.

# కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం ఎటిఎం వద్ద ఆరు లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. ఎస్‌బిఐ ప్రధాన కార్యాలయం వద్ద శనివారం ఉదయం ఈ ఘటన జరిగింది. తుపాకీతో కాల్పులు జరిపిన దుండగులు రూ.6 లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం 7 గంటలకు ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు రిషద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిని దుండగులు వెంబడించి.. కాల్పులు జరిపారు. రూ. 6 లక్షల నగదు ఎత్తుకెళ్లారు. ఘటనలో రిషద్ కాలికి తూటా గాయమైంది. అతడిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించి.. ఘటనాస్థలిలో సీసీటీవీ ఫుటేజీని సుల్తాన్ బజార్ పోలీసులు పరిశీలిస్తున్నారు. బైకుపై వచ్చిన ఇద్దరు దుండుగులు కాల్పులు జరిపి డబ్బు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు రిషద్‌ను నాంపల్లిలోని వస్త్ర వ్యాపారిగా గుర్తించారు. ఘటనాస్థలిని డీసీసీ శిల్పవల్లి పరిశీలించారు. క్లూస్ టీమ్స్ ఇప్పటికే ప్రాథమిక వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఉదయం 6:30 నుంచి 7 గంటల మధ్య ఘటన జరిగినట్లు మాకు సమాచారం అందింది. కాల్పులు జరిగిన వెంటనే అలర్ట్ అయ్యాం. నిందితుల కోసం ఐదు బృందాలు గాలిస్తున్నాయి. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఇలా జరగడం దురదృష్టకరం. నిందితులు తప్పించుకోలేరని అన్నారు.